# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX YEAR OF OUR LORD JESUS CHRIST, 2024 OCTOBER NO. 11


## THE HOLY BIBLE

**Please memorize this portion**

**సామెతలు 13:1-10**

1. తండ్రి శిక్షించిన కుమారుడు జ్ఞానముగలవాడగును అపహాసకుడు గద్దింపునకు లోబడడు.
2. నోటి ఫలముచేత మనుష్యుడు మేలు ననుభవించును విశ్వాసఘాతకులు బలాత్కారముచేత నశించుదురు.
3. తన నోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును ఊరకొనక మాటలాడువాడు తనకు నాశనము తెచ్చుకొనును.
4. సోమరి ఆశపడును గాని వాని ప్రాణమున కేమియు దొరకదు శ్రద్ధగలవారి ప్రాణము పుష్టిగా ఉండును.
5. నీతిమంతునికి కల్ల మాట అసహ్యము భక్తిహీనుడు నిందించుచు అవమానపరచును.
6. యథార్థవర్తనునికి నీతియే రక్షకము భక్తిహీనత పాపులను చెరిపివేయును.
7. ధనవంతులమని చెప్పుకొనుచు లేమిడి గలవారు కలరు దరిద్రులమని చెప్పుకొనుచు బహు ధనముగలవారు కలరు.
8. ఒకని ప్రాణమునకు వాని ఐశ్వర్యము ప్రాయశ్చిత్తము చేయును దరిద్రుడు బెదరింపు మాటలు వినడు
9. నీతిమంతుల వెలుగు తేజరిల్లును భక్తిహీనుల దీపము ఆరిపోవును.
10. గర్వమువలన జగడమే పుట్టును ఆలోచన వినువానికి జ్ఞానము కలుగును.

# మన ఆలోచనలు ముఖ్యం : దావీదునుండి ప్రతిబింబాలు

## Our Thoughts Matter: Reflections From David


గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి




మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో మీకు శుభములు

ప్రతినెల మా మాసపత్రిక ద్వారా, మా ప్రతిధ్వనించు పిలుపు విస్తరించిన కుటుంబ సభ్యులతో సంబంధము కలిగియుండుట అనేది నాకు గొప్ప సంతోషమును తీసుకొనివస్తుంది. మన జీవితములలో దేవుని చిత్తమును మనము నెరవేర్చునట్లు మరియు యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడ కొరకు మనలను సిద్ధపరచుటలో ఆయన మనలను నిరంతరము నడిపించునుగాక.

యునైటెడ్ స్టేట్స్ యొక్క వ్యవస్థాపక పితామహునిగా పరిగణించబడిన గౌరవనీయులైన బెంజమిన్ ఫ్రాంక్లిన్ గారు ఒకసారి ఈ విధముగా చెప్పారు, మీరు ప్రణాళికను రచించుటలో విఫలమైనట్లయితే, మీరు విఫలమగుటకు ప్రణాళికను రచించుకొనుచున్నారు. ఇవి ఎంతో లోతుగా ప్రభావము చూపే మాటలు. మన జీవితములో ప్రణాళిక అనేది చాలా కీలకమైన విషయము.

కొంతమంది వ్యక్తులు ప్రణాళిక చేయుటలో మరియు వాటిని నెరవేర్చుటలో ఎంతో ఉన్నతముగా ఉన్నారు.

ఇతరులు ప్రణాళికలు చేయుదురు అయితే వారి తంత్రములను అమలుచేయుటకు పోరాటము చేయుదురు.

ఇంకను మరొక సమూహము ఉన్నది ఆ సమూహము ఎంత మాత్రము ప్రణాళిక చేయరు, బదులుగా ప్రవాహముతో కలసి వెళ్లుటకు ఎన్నుకొంటారు.

ఉదాహరణకు, కయీను తన తమ్ముడైన హేబేలును చంపినప్పుడు, తరువాయి భాగము 3వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

## from your dearly beloved brother...



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

**యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును,
మీరు ఊరకయే యుండవలెను- నిర్గమకాండము 14 : 14**

ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున మీకు శుభములు తెలియజేయుచున్నాము! మేము పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్రను సిద్ధము చేసే ప్రక్రియలో ఉన్నాము. గత 55 సంవత్సరములలో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలచేత మీరు ఆశీర్వదించబడినట్లయితే, మరియు మీరు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు వారి పరిచర్యల ద్వార మన ప్రభువైన యేసుక్రీస్తుతో ప్రాముఖ్యమైన సంఘటనను ఎదుర్కొన్నట్లయితే, ఈ జీవిత చరిత్రలో మీ అనుభవమును ఉంచుట కొరకు మాతో పంచుకోవాలని మేము మిమ్ములను ఆహ్వానించుచున్నాము. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మనము 2024 ముగింపునకు సమీపముగా వస్తున్నాము, చెప్పనశక్యము కానటువంటి మరియు వివరించలేనటువంటి సహాయమును ఆయన మనపట్ల విస్తరింపజేసినందుకు దేవునికి మా కృతజ్ఞతను చెల్లించుటకు మీతో మా చేతులు కలుపుచున్నాము. అనేక సందర్భములలో, ఆయన మా మిషన్‌కు సహాయము చేయుటకు మిమ్ములను ఉపయోగించుకున్నాడు. అదే దేవుడు, యేసుక్రీస్తు, ఈ రోజు మీకు అందుబాటులో ఉన్నారు. కాబట్టి, మీరు ఆయనయందు విశ్వసించగలరు మరియు మీ స్వంత జీవితములో సూచక్రియ కొరకు ఆయనమీద ఆధారపడుము.

ఈ అంశము ద్వార, మేము మా పరిచర్యల యొక్క క్రింది విషయములకొరకు మీ ఆసక్తికరమైన ప్రార్థనలను మేము కోరుకొనుచున్నాము:

దాదాపు 75 మంది వ్యక్తులు ప్ర తి నెల 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ప్రచురము చేయుటలో పాలుపంపులు పొందుకొనుచున్నారు. వారి బాధ్యతలేమనగా- వర్తమానములను సిద్ధపరచటము, టైపింగ్, అనువాదము చేయుట, ప్రూఫ్ రీడింగ్, పేజి లేఔట్, మెషిన్ ప్రింటింగ్, హ్యాండ్ ఫోల్డింగ్, లేబ్లింగ్ మరియు ప్రత్యేకమైన తేదిలలో పోస్టాఫీసుకు ఉత్తరములను చేర్చుట, అదే విధముగా ఈ-మెయిల్స్‌ను పంపించుట. ఇటీవల, పరిచర్య విస్తరించిన కారణముచేత, శత్రువు ఈ సహోదర మరియు సహోదరీమణులను టార్గెట్ చేసి, రోగము, కుటుంబ సమస్యలు మరియు ఆర్థిక ఇబ్బందులు అను మొదలగు వాటి ద్వార వారిని తొందర చేయుటకు ప్రయత్నించుచున్నాడు. దయచేసి ఈ 75మంది కొరకు మరియు వారి కుటుంబముల కొరకు అనగా వారి ఉన్నతి కొరకు మీరు మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనుము.

సమయము గడుస్తున్న కొలది, పరిపాలనకు సంబంధించిన సవాళ్లు పనివారి మానసికత, ప్రభుత్వ విధానాలు మరియు మా స్నేహితులనుండి ఆర్థిక సహాయము క్షీణించుట ద్వార తీవ్రమగుచున్నాయి. అనేకమంది ప్రస్తుత విశ్వాసులు అభివృద్ధి, అబద్ధపు బోధలు, మరియు ఆత్మ సంబంధ లోక ఆకర్షణలచేత కొట్టుకొనిపోయారు, ఇది వారిని నిజ దైవ సేవకులను నిర్లక్ష్యము చేసేటట్లుగా చేసినది. మేము నిజముగా ఈ పరిస్థితిచేత ప్రభావితము చేయబడ్డాము, అయితే మన దేవుడు తన సేవకులను మరియు పరిచర్యలను గూర్చి జాగ్రత్త తీసుకొనుటలో నమ్మదగినవాడుగా నిలిచియున్నాడు. దయచేసి ఈ పరిస్థితిలో మార్పు వచ్చునట్లు ప్రార్థించుము.

మా సంఘములు, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు, బైబిల్ కోర్ - బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు.

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

యూట్యూబ్ పరిచర్య, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, మరియు ముద్రణాయంత్రము ప్రభావవంతముగా పనిచేయుచున్నది, ఏది ఏమైనా, వీటన్నిటి చొరవ ఆత్మ సంబంధమైన మరియు ఆర్థిక ప్రోత్సాహము మీద ఆధారపడియున్నది.

మా మిషన్ ఫీల్డులు, సంఘములు, ముద్రణాయంత్రము, కార్యాలయ-ములు, పాఠశాలలు మరియు బైబిల్ కళాశాలలలో మాకు సహకరించుటకు మేము అధిక సమర్పణ కలిగినవారిని అక్కఱ కలిగియున్నాము.

మా హిందీ మరియు తమిళ్ నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు విద్యార్థులను పొందుటలో మేము సవాలును ఎదుర్కొనుచున్నాము. కొంతమంది నాయకులు వారి యౌవనస్థులను బైబిల్ కళాశాలలకు అనేక కారణములచేత పంపించుటకు అయిష్టము చూపుచున్నారు. అయినప్పటికి, మేము ఎంతో జాగ్రత్తగా విద్యను అందిస్తు, శిక్షణ ఇస్తు, పోషించుచు మరియు వారిని వేరు వేరు ప్రాంతములకు పంపించకమునుపే వారి అక్కఱలన్నియు తీర్చుచున్నాము మరియు దేవుడు వారిని పిలిచిన పిలుపునకు తగినట్లుగా వారు వారి పరిచర్యలను కొనసాగించడానికి మేము వారిని బలపరుస్తున్నాము. మేము శిక్షణకై ఎటువంటి ఫీజును తీసుకొనడము లేదు. మేము శిక్షణ ఇచ్చిన విద్యార్థులు ప్రస్తుతము మిషన్ ఫీల్డులలో నక్షత్రములవలె ప్రకాశించుచున్నారు. దయచేసి ఈ పరిస్థితి కొరకు ప్రార్థించుము.

ఈ సంవత్సరము సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మరియు డిశంబర్ నెలలలో అనేక బహిరంగ పరిచర్యలను ప్రణాళిక చేశాము. ఈ కార్యక్రమముల సందర్భముగా కాపుదల కొరకు మీరు ప్రార్థనలు చేయాలని మేము వేడుకొనుచున్నాము.

మనము కలసి పరిచర్యలో ప్రయాణము చేయుచున్న కారణముగా మేము మీ సహకారమును ఎంతగానో మెచ్చుకొనుచున్నాము. మీ ఉత్తరములన్నిటికి మరియు ఈ-మెయిల్స్‌కు జవాబు ఇవ్వడానికి మేము పోరాడుచున్నాము మరియు మనియార్డర్లు, బ్యాంక్ చెక్స్, డిమాండ్ డ్రాఫ్ట్, ట్రాన్స్‌ఫర్స్, నెట్ బ్యాంకింగ్ మరియు గూగుల్ పే అను మెదలగు వాటి ద్వార మీరు పంపించుచున్న డబ్బునంతటిని పొందుకొనుచున్నాము. మీరు మా జవాబులను, రసీదులు లేక మా వార్త పత్రికయైన ప్రతిధ్వనించు పిలుపు అను వీటిని తగిన సమయములో పొందుకొనక ఉంటున్నట్లయితే, దయచేసి మమ్ములను సంప్రదించుటకు వెనుకాడవద్దు. ఈ నంబర్ల ద్వార మమ్ములను సంప్రదించుము 91 98410 71858 లేక 91 98412 71858. మీకు సహాయము చేయుటకే మేము ఇక్కడ ఉన్నాము.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు


***Pr. Alex Samson Sam***

***Pr. S. Sam Selva Raj***

(+91) 98410 71858 / (+91) 98412 71858

E.mail : sam@echoofhiscall.org


****************************************

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్సను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858 (వ్యక్తిగతమైన).

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

****************************************

1వ పేజి తరువాయి భాగము...

మీరు ఏ సమూహామునకు చెందినవారు? అని నేను ఆశ్చర్యపోవుచున్నాను. సామెతలు 19:21నందు బైబిల్ మనకు ఈ విధముగా జ్ఞాపకము చేయుచున్నది. నరుని హృదయములో ఆలోచనలు అనేకములుగా పుట్టును యెహోవాయొక్క తీర్మానమే స్థిరము.

మన భవిష్యత్తును గురించి మనము అనేక ప్రణాళికలు కలిగియుండవచ్చును - విద్య, వివాహాలు, పిల్లలు, వృత్తి మరియు సంపాదించు లేక కొను ఈవిధముగా కొన్ని విషయాలు. మనము నిరంతరము ఆలోచించి మరియు వ్యూహారచన చేసెదము. ఏది ఏమైనా, తుదకు యెహోవా యొక్క తీర్మానమే ఫలభరితమగుతుంది. సామెతలు 16:9 నందు మరొక వచనము ఈ విధముగా చెప్పుచున్నది - ఒకడు తాను చేయబోవునది హృదయములో యోచించుకొనును యెహోవా వాని నడతలను స్థిరపరచును. డివైజెత్ అను పదము కె.జె.వి వర్షన్‌లో ఉపయోగించబడినది, అయితే తమిళ్ బైబిల్‌లో మనిషి హృదయము ఆలోచిస్తుంది అని తెలియజేయబడినది, ప్రభువే మన నడతలను స్థిరపరచును అనే విషయమును నొక్కిచెబుతుంది.

ఆలోచించుట అనేది దేవుడు మానవులపై కుమ్మరించిన అసాధారణమైన బహుమానమై యున్నది. మనస్తత్వ శాస్త్ర నిపుణులు సెలవిచ్చునదేమనగా- ఆలోచనలు అపురూపముగా శక్తివంతమైనవి అని దృఢపరచుదురు. అవి మన క్రియలను మరియు ఉద్వేగములను నడిపిస్తాయి. ఇందుకోసమే మన మనస్సును మనము కాచుకోవాలని బైబిల్ సెలవిచ్చు-చున్నది. మనము వేటినైతే లోనికి అనుమతిస్తామో అవి మన ఆలోచనలను రూపుదిద్దుతాయి, తిరిగి మనము ఏమి చెప్పుదుమో మరియు ఏ విధముగా ప్రవర్తిస్తామో అను వాటిమీద ప్రభావము చూపుతాయి. కాబట్టి, ఆలోచించుట అనేది మన జీవితములలో చాలా కీలకమైన అంశము.

ఒక ఆలోచన మన జీవిత ఆలోచనలను మార్చు శక్తిని కలిగియున్నది. దేవుడు మన గురించి ఏమి ఆలోచిస్తున్నాడో అన్వేషిద్దాము. యిర్మీయా 29:11 సెలవిచ్చునదేమనగా - నేను మిమ్మును గూర్చిన ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. దేవుడు ఊరక ప్రణాళికలను కలిగియుండడు, ఆయన మన పట్ల ఆలోచనలు కలిగియున్నాడు, ఆయన మన గురించి చురుకుగా ఆలోచిస్తున్నాడు అనే ప్రాముఖ్యతను తెలుపుతుంది! ప్రపంచ సంఘటనలను ప్రణాళిక చేసి వాటిని ఆచరణలో పెట్టు సృష్టికర్తయైన దేవుడు నా గురించిన ఆలోచనను కలిగియున్నాడు అనే దానిని మీరు ఊహించగలరా? ఆయన నా భవిష్యత్తు గురించి మాత్రమే కాదు అయితే నా తరము యొక్క భవిష్యత్తును గురించి కూడ ఆలోచన కలిగియున్నాడు. నన్ను లక్ష్యముంచి మరియు నా గురించి ఆలోచన చేయు దేవునియందు విశ్వాసముంచానని నిశ్చయముగా తెలుసుకొనవలయును.

బైబిల్ మనకు ఈ విధముగా బోధించు-చున్నది- నా తలంపులు మీ తలంపులు కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ( యెషయా 55:8). ఇది ఎందుకు ఈ విధముగా? ఏలయనగా దేవుడు మనలను అర్థము చేసుకొను విధము మరియు ఆయన మన గురించి ఆలోచించు మార్గము మనము మన గురించి ఏమి ఆలోచిస్తాము మరియు ఎలా చూస్తామో అనే దాని నుండి పూర్తిగా వేరైయున్నది.

ఉదాహరణకు, న్యాయాధిపతుల 6వ అధ్యాయములో గిద్యోను గురించి ఆలోచించుము. అతడు మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగ చాటున గోధుమలను దుళ్ళగొట్టుచుండెను. అతడు దానిని బహిరంగముగా చేయుటకు ధైర్యము లేకుండెను మరియు తనకుగా తాను దాగుకొనెను. అది గిద్యోను యొక్క నిజస్థితియై యుండెను. ఏది ఏమైనా, ప్రభువు గిద్యోనును ఎదుర్కొన్నప్పుడు, ఆయన అతనిని ఏ విధముగా సంభోధించాడో గమనించుము- న్యాయాధిపతులు 6:11-12



*The Angel appeared to Gideon*

గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగ చాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహొవా దూత అతనికి కనబడి పరాక్రమముగల బలాఢ్యుడా!, యెహొవా నీకు తోడై యున్నాడని అతనితో అనెను.

ప్రభువు గిద్యోనును పరాక్రమముగల బలాఢ్యుఢా అని పిలిచాడు అయితే గిద్యోను తనను గురించి తాను పూర్తిగా వేరే ఉద్దేశమును కలిగియున్నాడు. న్యాయాధిపతులు 6:15 నందు, అతడు ఈ విధముగా స్పందించాడు, అతడు చిత్తము నా యేలినవాడా, దేని సహాయముచేత నేను ఇశ్రాయేలీయులను రక్షింపగలను? నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నికలేనిదే. నా పితరుల కుటుంబములో నేను కనిష్ఠుడనై యున్నానని ఆయనతో చెప్పెను.

గిద్యోను తనపట్ల తాను కలిగియున్న ఆలోచనలు ఏమనగా బలహీనుడను మరియు అత్యల్పుడను, అయినను దేవుడు అతనిని బలాఢ్యునిగా మరియు శత్రువులను ఓడించి తన ప్రజలను విడిపించు వ్యక్తిగా చూశాడు.

తరచుగా, అభివృద్ధి చెందకుండ మన స్వంత ఆలోచనలే మనలను ఆటంకపరచును. బహుమతులు, తలాంతులు మరియు మనకు ఇవ్వబడిన పిలుపును మనము తక్కువగా అంచనా వేస్తాము, ఇది మనము దేవుని ఉద్దేశమును నెరవేర్చడములో విఫలత చెందునట్లు చేస్తుంది.

## ముందుకు ఆలోచించుట!

దీనికి విరుద్ధముగా, కొంతమంది వ్యక్తులు అకాలముగా వ్యవహరించారు, దేవుని సమయము కొరకు వేచియుండకుండ వారి స్వంత ఆలోచనలను వెంబడించారు. మోషేను గురించి ఆలోచించుము. ఇద్దరు ఇశ్రాయేలీయులు గొడవపడటమును చూసినప్పుడు, అతడు జోక్యము చేసుకున్నాడు, తన ప్రజలను తాను విడిపించగలను అని విశ్వసించాడు. ఏది ఏమైనా, ఇది దేవుడు నిర్ణయించిన సమయము కాదు. ఇద్దరు ఇశ్రాయేలీయులను మధ్య ఉన్న సమస్యను పరిష్కరించుటకు చేసిన ప్రయత్నము చివరికి ఒక విపత్తును తీసుకొని వచ్చినది.

## ఆలోచనల శక్తి!

మన ఆలోచనలు అసాధారణముగా శక్తివంతమైనవి, అవి ఎంతో ప్రాముఖ్యముగా మన ప్రవర్తనను మరియు ఉద్వేగములను ప్రభావితము చేస్తాయి. మనస్తత్వ శాస్త్రవేత్తలు ఈ ప్రభావమును గుర్తించారు. ఇందుకోసమే అది Cognitive Behavioral Therapy (సి బి టి) నందు చాలా ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. మన ఆలోచనలు మన జీవితము యొక్క కీలకమైన అంశము మీద ఆధిపత్యము చెలాయిస్తాయి, ఇందుకోసమే మన మనస్సులను కాపాడుకొనుమని బైబిల్ మనకు సలహాను ఇస్తుంది. మన మనస్సులలోనికి మనము ఏమైతే అనుమతిస్తామో అది మనము ఆలోచించు విధానముమీద ప్రభావము చూపుతుంది. ఒక తప్పుడు ఆలోచన మన జీవితము యొక్క పూర్తి కాలమును పట్టాలు తప్పినట్లు చేస్తుంది మరియు దేవుడు మన కొరకు కలిగియున్న ప్రణాళికలు మరియు ఉద్దేశములనుండి మనలను దారి తప్పిస్తుంది.

## దావీదుయొక్క అంతరదృష్టులు!

దావీదు దేవుడిని సంతోషపెట్టుటకు వెదకిన వ్యక్తి మరియు ఆయనను తన జీవిత కేంద్రముగా ఉంచుకున్నాడు. సౌలు దావీదును కనికరములేకుండ తరుముచు ఉన్నప్పటికి, దేవుడు దావీదును సౌలు చేతులలోనికి అప్పగించలేదు. బదులుగా, మూడు సందర్భములకంటే ఎక్కువగా, దేవుడు దావీదు యొక్క చేతికి సౌలును అప్పగించాడు. ఏది ఏమైనప్పటికి, దావీదు సౌలుకు ఏ హానియు చేయకూడదని నిర్ణయించాడు మరియు సౌలు దేవుని చేత అభిషేకించబడిన వాడని ప్రకటించాడు. సౌలు దైవ ప్రణాళిక ప్రకారముగా నడుచుకొనకపోయినప్పటికి, సౌలుమీద ఉన్న అభిషేకమును దావీదు గౌరవించాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు
నెహెమ్యా బైబిల్ కళాశాల, చెన్నై
మీడియమ్: హిందీ
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 54 years
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
డిప్లమో ఇన్ థియాలజీ
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## అక్టోబర్ 19 2024 నుండి 2024 నవంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

**అక్టోబర్ 19.** ఆటంకములు ఉన్నప్పటికి దేవుని రాజ్యమును నిర్మించుటకు ప్రతిధ్వనించు పిలుపును బలపరచుచున్నందుకు.

**అక్టోబర్ 20.** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, ఉద్యోగస్థులు, మరియు విద్యార్థులను ఆశీర్వదించినందుకు.

**అక్టోబర్ 21.** ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికకు సహకరించుటకు సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించినందుకై.

**అక్టోబర్ 22.** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు నూతన ప్రిన్సిపాల్‌ను నిర్ణయించుటలో దేవుని ఆశీర్వాదములను బట్టి

**అక్టోబర్ 23.** మా ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురించుటకు మరియు వాటిని మిషన్ ఫీల్డులకు పంపించుటలో బలపరచినందుకు.

**అక్టోబర్ 24.** మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను కాపాడుచున్నందుకు.

**అక్టోబర్ 25.** మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్య యొక్క 5 నిమిషముల వర్తమానములు పొందుకొనుచున్న సాక్ష్యములతో ఆశీర్వదించుచున్నందుకు.

**అక్టోబర్ 26.** మా సువార్త ముద్రణాయంత్రము నిరంతరము పనిచేయుచున్నందుకు మరియు సమర్పణ కలిగిన మా పనివారు సహకరించుచున్నందుకు మేము ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము.

**అక్టోబర్ 27.** మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుని కృపను బట్టి మేము కృతజ్ఞతను తెలియజేయుచున్నాము.

**అక్టోబర్ 28.** మా అనేక పరిచర్యలలో దేవుని నిరంతర నడిపింపును బట్టి మేము మెచ్చుకొనుచున్నాము.

**అక్టోబర్ 29.** మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు యొక్క అభివృద్ధిని మేము ఉత్సవముగా జరుపుకొనుచున్నాము.

**అక్టోబర్ 30.** నెహెమ్యా బైబిల్ కళాశాల చాలా చక్కగా కొనసాగుటలో ఆయన కృపకై మేము కృతజ్ఞత కలిగియున్నాము.

**అక్టోబర్ 31.** మా మిషనరీలు మరియు వారి కుటుంబములపైన దేవుడు కుమ్మరించిన ఆశీర్వాదములను బట్టి మేము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

**నవంబర్ 01.** పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను వ్యాప్తిచేయుటలో మా సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను మేము గుర్తించగలిగాము.

**నవంబర్ 02.** మా ప్రధాన కార్యాలయములో పురుషుల మీటింగ్ విషయములో దేవుని ఆశీర్వాదములను మేము వెదకుచున్నాము.

**నవంబర్ 03.** మా ఆర్థిక మరియు ఆత్మ సంబంధమైన అక్కఱలను గత నెలలో తీర్చినందుకు మేము కృతజ్ఞులమై యున్నాము.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

**నవంబర్ 04.** ప్రపంచవ్యాప్తముగా ఉన్న పాస్టర్లు మరియు మిషనరీల దైవిక కాపుదల కొరకు

**నవంబర్ 05.** ఉక్రెయిన్ మరియు రష్యా మధ్య జరుగుచున్న యుద్ధమునకు ముగింపు వచ్చి ఆ ఇరు దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము పునరుద్ధరించబడునట్లు

**నవంబర్ 06.** అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపట్ల ఆశీర్వాదములు మరియు కాపుదల కొరకు

**నవంబర్ 07.** విశ్వాసులందరి హృదయాలు ప్రకాశించబడునట్లు

**నవంబర్ 08.** మా సహోదరి, జెస్సి వీణ శ్యామ్ సెల్వరాజ్ గారు అనారోగ్యము నుండి విడుదల పొందునట్లు

**నవంబర్ 09.** ప్రపంచములో ఆత్మీయ నాయకులందరికొరకు

**నవంబర్ 10.** మా సీనియర్ పాస్టర్ గారు రచించుచున్న తన జీవిత చరిత్రలో దేవుని యొక్క ఔదార్య నడిపింపుకొరకై

**నవంబర్ 11.** మా మిషన్ ఫీల్డు పనివారిని బట్టి

**నవంబర్ 12.** మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు అత్యంత సమర్పణ కలిగిన పనివారిని తీసుకొనివచ్చునట్లు

**నవంబర్ 13.** మా ఆర్థిక అక్కఱలు, పనివారికి జీతములు, ముద్రణా సరఫరాలు, పోస్టేజ్ మరియు మా పరిచ్యలకు సంబంధించిన రవాణా సౌకర్యములు.

**నవంబర్ 14.** మత్తు పదార్థములకు మరియు అక్రమ క్రియలకు దాసులైనవారు వాటినుండి విడుదల పొందునట్లు

**నవంబర్ 15.** యౌవనులు మరియు పిల్లల కొరకు గ్లోబల్ విజన్ కేర్ పరిచర్యలో అనేకులు ప్రవేశించి ఈ తరములోని యౌవనస్థులు మరియు పిల్లల కొరకు ప్రార్థించుట కొరకు.

**నవంబర్ 16.** అన్ని విశ్వాసముల మధ్య ఐక్యత ఉండునట్లు

**నవంబర్ 17.** సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొనిపోవుటలో మమ్ములను బలపరచునట్లు

**నవంబర్ 18.** మా నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు అధికారుల పట్ల దేవుని కృప మరియు కనికరము ఉండులాగున.

4వ పేజి తరువాయి భాగము...

ఒక సందర్భములో, దావీదు, బలమైన నగరమైన కెయిలాకు వెళ్లినప్పుడు, అతనిని పట్టుకొనుటకు ఇది చక్కని అవకాశమని సౌలు చూశాడు మరియు దావీదు ఈ బలమైన గోడల నుండి తప్పించుకొనలేడని విశ్వసించాడు (1 సమూయేలు 23). అయినప్పటికి, దేవుడు దావీదును రక్షించినట్లుగా మనము చూస్తాము. మరల, 26వ అధ్యాయములో, సౌలు దావీదును పట్టుకొనుటకు చాలా సమీపముగా ఉండెను, అయితే మరొకసారి, దేవుడు దావీదు తప్పించుకొనునట్లు సహాయము చేశాడు.

26వ అధ్యాయములో మరొక సంఘటన-యందు, సౌలు దావీదును చాలా సమీపముగా వెంబడించుచున్నప్పుడు, సౌలును చంపుటకు దావీదునకు అవకాశము ఉండెను అయితే అభిషిక్తుని మీద చేయి వేయుటకు నిర్ణయము తీసుకొనలేదు, బదులుగా దూరముగా ఉండుటకు మాత్రమే నిర్ణయము తీసుకున్నాడు. ఈ శ్రమలన్నిటిలో, దేవుడు దావీదు జీవితములో నమ్మదగినవాడుగా నిలిచిపోయాడు. సౌలు ఎంతతీవ్రముగా దావీదును చంపాలి అనుకున్నప్పటికి, దేవుడు నిరంతరము అతనిని కాపాడుకొనుచు వచ్చాడు. 1 సమూయేలు 23:14వ వచనములో చెప్పబడినట్లుగా, ....ప్రతిదినము సౌలు అతనికొరకు వెదకాడు అయితే దేవుడు అతని చేతికి దావీదును అప్పగించలేదు.

ఏది ఏమైనా, మన జీవితములలో వచ్చినట్లే, దావీదు జీవితములో ఒక సమయము వచ్చినది, మనము దేవుడిని ప్రేమించి, ఆయనయందు విశ్వసించినప్పుడు మరియు ఆయన మనలను ప్రేమిస్తున్నాడు మరియు లక్ష్యము చేయుచున్నాడని తెలిసికొన్నప్పుడు, మనము అడిగినదానికంటే మరియు ఊహించినదానికంటే ఎక్కువగా చేయుటకు సామర్థ్యము గలవాడు. అయినప్పటికి, సందేహములు లోనికి ప్రాకుతాయి, బలహీనమైన నిర్ణయములు తీసుకొనుటకు మనలను నడిపిస్తాయి.

1 సమూయేలు 27వ అధ్యాయము దావీదు జీవితములో ఒక చమత్కార అద్యాయముగా వర్ణిస్తుంది, అతనియొక్క అత్యల్ప విషయాలలో ఇది ఒకటిగా వర్ణించబడినది.

ఇంగ్లీషు బైబిలులో, తరువాత దావీదు ఆలోచించెను అనే పదములలో ఆ అధ్యాయము ప్రారంభమగును. అతడు అకస్మాత్తుగా సౌలు తనను జయించునేమో అని భయపడ్డాడు, సౌలుకు వ్యతిరేకముగా తాను ఎంతమాత్రము నిలువలేడని విశ్వసించాడు. తత్ఫలితముగా, తన క్షేమము మరియు తనతో పాటు ఉన్నవారి క్షేమము నిమిత్తమై ఒక నిర్ణయము తీసుకోవాలని తాను నిర్ణయము తీసుకున్నాడు. ఫిలిష్తీయుల మధ్య ఆశ్రయము పొందాలని దావీదు నిర్ణయించుకున్నాడు, ప్రభువు చేతిలో క్షేమముగా ఉండుటకంటే శత్రువు చేతిలో క్షేమముగా ఉంటానని తప్పుగా ఆలోచించాడు.

ఈ కాలములో, దావీదు లోకపరమైన విజయమును పొందినట్లుగా మనము చూస్తాము. అతడు వెళ్లినచోటెల్ల విజయమును పొందాడు. అతడు సంపదను, కీర్తిని, శక్తిని మరియు అధికారమును కూడబెట్టాడు, తనకు కావలసిన ప్రతిదానిని కలిగియున్నాడు మరియు జయించువాడుగా మార్పు చెందాడు.

ఏది ఏమైనా, మనము తరచుగా సఫలత మరియు ఆశీర్వాదములు దేవుని నుండి వచ్చిన దైవ ఆశీర్వాదములని తికమక పడతాము. సాతాను కూడ సంపదను, కీర్తిని మరియు అభివృద్ధిని మన మీద కుమ్మరిస్తాడు. మన ఆశీర్వాదములు దేవుని నుండి వచ్చాయా లేక సాతాను నుండి వచ్చాయా అని తెలుసుకొనుట అనే చాలా ప్రాముఖ్యమైన విషయము. ఆశీర్వాదము మనలను దేవుని నుండి దూరముగా చేసినట్లయితే-అది వనియైన లేక విద్యయైన సంఘమునకు హాజరు కాకుండ అది మనలను ఆటంకపరుస్తున్నట్లయితే లేక ఆయనతో మన సంబంధము లోతుగా ఉండుటలో ఆటంకముగా ఉన్నట్లయితే - మన ప్రాధాన్యతలను మనము మదించుకొనవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. మనము అనుభవించుచున్నవి నిజముగా దేవుని యొద్దనుండి వచ్చాయా లేవా అని మనము ఆలోచించవలసిన అవసరము ఉన్నది.

దావీదు సంతోషముగా ఉన్నాడు మరియు తృప్తిగా ఉన్నాడు, తాను చేసిన కనికరములేని నరహత్యలన్నియు దేవుడిని సంతోషపరచాయని విశ్వసించి మరియు తన పనులను సమర్థించుకున్నాడు. ఆశ్చర్యముగా, ఈ కాలమున, దావీదు ఏ కీర్తనయు వ్రాయలేదని మనము చూస్తాము. ఎటువంటి ఆలస్యము లేకుండ చంపుటకు ఈ మనస్తత్వము అతనిని అనుమతించిందని మరియు ఈ కాలమే దానికి పునాది వేసినదని నేను విశ్వసించుదును. బైబిల్ సెలవిచ్చునదే-మనగా, దావీదు ఆ దేశస్థులను హతముచేసి, మగవానినేమి, ఆడుదానినేమి యెవరిని సజీవులుగా విడువక గొఱ్ఱెలను ఎడ్లను గార్దబములను ఒంటెలను వస్త్రములను దోచుకొని తిరిగి ఆకీషునొద్దకు వచ్చెను (1 సమూయేలు 27:9).

ఈ ప్రవర్తన అతనిని కోల్డ్ బ్లడెడ్ హంతకు-నిగా మార్చివేసినది, ఇది బత్సెబా భర్తయైన ఊరియా మరణమును ప్రణాళికవేయటకు అనగా అతని స్వంత మరణశిక్షను అతనికి అప్పగించడము ద్వారా అతనికి సులువు చేసినది. దావీదు దీనికిగాను ఎటువంటి పశ్చాత్తాపము పొందలేదు, ఏలయనగా ఈ విధమైన మనస్తత్వమునకు విత్తనములు అతడు ఫిలిష్తీయుల ప్రదేశములో ఉన్నప్పుడే వేయబడ్డాడు.

తరువాయి భాగము 8వ పేజిలో

నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల

చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

మీడియమ్: తమిళ్

అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

డిప్లమో ఇన్ థియాలజీ

అర్హత : 10వ తరగతి మరియు దానిపైన

సంప్రదించుటకు. The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI-600 005, INDIA.
PHONE:(+91-44) 2852 8282, Cell: (+91) 98410 71852/95661 31858
E.mail: sam@echoofhiscall.org/website: www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

### భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957,
CHEPAUK, CHENNAI-600 005.
Ph: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell: 98410 71852, 95661 31858
E.mail: biblecor@yahoo.co.in

## WANTED

# PRINCIPAL for

**CHRISTIAN MATRICULATION SCHOOL at Chennai.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christian.

Apply to :
E.mail: biblecor@yahoo.co.in
WhatsApp: (+91) 97908 05460

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ఆశ్చర్యకరము అయితే నిజము!

ఒకసారి, నా కుమారుడు, అలెక్స్ శ్యాంసన్, మరియు నేను విదేశములో ప్రభువు వాక్యము చెప్పుటకు ఆహ్వానించబడ్డాము. మమ్ములను ఆహ్వానించిన సహోదరుడు మా ప్రయాణపు ఖర్చులను భరిస్తానని మాకు వాగ్దానము చేశాడు. ప్రభువు మమ్ములను ఈ దేశమునకు నడిపించాడు మరియు పరిచర్య చాలా చక్కగా జరిగినది. ప్రభువు చాలా శక్తివంతముగా పనిచేశాడు మరియు అనేక ఆత్మలను తనకొరకు ఎన్నుకొన్నాడు.

పరిచర్య దినములు పూర్తియైనప్పుడు, మేము ఆ స్థలమును విడిచిపెట్టుటకు సిద్ధపడుచుంటిమి. ఏది ఏమైనా, మమ్ములను ఆహ్వానించిన సహోదరుడు మా ప్రయాణపు ఖర్చుల విషయమైన తన వాగ్దానమును నెరవేర్చలేకపోయాడు. ఈ ఊహించని సంఘటన మా తదుపరి ప్రయాణముకొరకు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొను స్థితిని కలుగజేసినది. అయినప్పటికీ, ఈ సంఘటన మా సమాధానమును తొందరపెట్టలేదు అను విషయము చాలా ప్రాముఖ్యమైనది. లేఖనము మనకు జ్ఞాపకము చేయునది ఏమనగా, దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి మనమెరుగుదుము.... రోమా 8:28. ఈ వచనము మాకు ఆదరణను కలిగించినది.

తరువాయి పట్టణమునకు మేము విమానపు టికెట్లను కొనుగోలు చేసినప్పటికి, ఆహారము కొరకు కావలసిన ధనము మేము లేకుండ ఉంటిమి. మేము కొనిన టికెట్లు ఖరీదైనవి కావు మరియు తత్ఫలితముగా, విమానాశ్రయమువారు ధనమును చెల్లించకుండ నీటి బాటల్ను కూడ ఇవ్వరు. మేము ఆకలిని మరియు దప్పికను విమానము దాని గమ్యస్థానము చేరేసరికి అదే విధముగా భరించాము.

మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును- 1 సమూయేలు 16:7.

ఆశ్చర్యముగా, ఈ విషయములో నేనుకాని మరియు నా కుమారుడు కాని ఎటువంటి బాధను ఎవరిపట్ల కలిగియుండలేదు. ప్రయాణ ఖర్చులు ఇస్తానని వాగ్దానము చేసిన సహోదరుడు విఫలమైనప్పుడు అతనిని మేము నిందించలేదు. మేమిద్దరము దానిని గురించి మౌనముగా ఉండిపోయాము మరియు మా హృదయములలో కలవరపడలేదు. దేవునికి మహిమకలుగును గాక!

తరువాయి పట్టణమును చేరినప్పుడు, మేము దేవుని పిల్లలచేత ఎంతో ఘనముగా స్వాగతించబడ్డాము, వారు మమ్ములను విశ్రాంతి స్థలమునకు తీసుకొనివెళ్ళారు మరియు మమ్ములను చాలా చక్కగా చూసుకున్నారు.

మరుసటి దినము, ఒక సహోదరుడు మమ్ములను దర్శించాడు. అతడు మాతో కొంత సమయము గడిపాడు మరియు మాకు ఒక కవర్ను చేతికి ఇచ్చాడు. అతడు నాతో- పాస్టర్, మీ అత్యవసరపు ఖర్చులకుగాను ఈ ధనమును మీకు ఇవ్వమని దేవుడు నాకు సూచించాడు. ఆ కవర్లోపల మా ప్రయాణ ఖర్చులకు కావలసిన దానికంటే అధికమైన ధనము ఉన్నది. మేము దానిని చూచినప్పుడు ఎంతో సంతోషించాము. ఆ సహోదరుడు మరియు అతని సంఘము మాతో చాలా మంచి స్నేహితులయ్యారు. ఎంతటి ఆశ్చర్యము! మేము ఎటువంటి కొరత లేకుండ ఉంటిమి. దేవుడు మమ్ములను నిరంతరము ఆ విధముగా నడిపిస్తు ఉన్నాడు.

ప్రియమైన చదువరి, ఇటువంటి ప్రభువును మీరు కూడ సేవించుటకు కోరుకొందురా? సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు కీర్తనలు 34:10. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు కీర్తనలు 34:8.

************

6వ పేజి తరువాయి భాగము.......

దావీదు దేవుని చిత్తము మరియు ఆయన సన్నిధికి చాలా దూరముగా ఉన్నాడు.

అతడు ఇశ్రాయేలీయులకు మరియు సౌలుకు వ్యతిరేకముగా కూడ పోరాడునంత దూరముగా కూడ వెళ్లిపోయాడు. 28వ అధ్యాయములో, ఫిలిష్తీయుల సైన్యాధిపతి ఈ విధముగా చెప్పటమును చూస్తాము- ఆవ్యక్తిని తిరిగి పంపుము మరియు మీరు అతనికి చూపించు స్థలమునకు అతడు తిరిగి వెళ్ళనిమ్ము. అతడు మనతో యుద్ధమునకు రాకూడదు, వచ్చినట్లయితే యుద్ధ సమయములో మనకు శత్రువుగా మారుతాడు. వారు చివరకు దావీదుని నిలిపివేశారు.

ఒకసారి ఒకరు దేవుని నుండి తప్పిపోవుటకు ప్రారంభము చేసినట్లయితే, అది నిటారైన క్షీణతగా మారుతుంది. దావీదు అతివేగముగా క్షీణించుచున్నాడు.

అతని క్రియల ఫలితములు చాలా ప్రాముఖ్యమైనవి.

అతడు తిరిగివచ్చినప్పుడు, తాను సంపాదించిన సమస్తము వెళ్లిపోవడమును చూచినప్పుడు అతను ఆశ్చర్యమునకు గురియయ్యాడు.

1వ సమూయేలు 30 : 1-2. దావీదును అతని జనులును మూడవ దినమందు సిక్లగునకు వచ్చిరి, అంతలో అమాలేకీయులు దండెత్తి దక్షిణ దేశముమీదను సిక్లగుమీదను పడి, కొట్టి దానిని తగులబెట్టి, ఘనులనేమి అల్పులనేమి అందులోనున్న ఆడువారందరిని చెరపట్టుకొని చంపక వారిని తీసికొని వెళ్లిపోయి యుండిరి.

దావీదు సమస్తమును పోగొట్టుకున్నాడు, అనగా తన భార్యలను మరియు అతనితో ఎల్లప్పుడు ఉండి అన్ని యుద్ధములలో పోరాడిన నమ్మకమైన మరియు దృఢమైన తన మనుష్యులను కూడ పోగొట్టుకున్నాడు.

************

1వ సమూయేలు 30:6 దావీదు మిక్కిలి దు:ఖపడెను ఏలయనగా అతని మీద రాళ్లురువ్వవలెనని ప్రజలు మాట్లాడుకొనుచుండిరి.

దావీదు పూర్తిగా ఒంటరివాడైనట్లుగా భావించాడు. ప్రతి ఒక్కరు అతనికి వ్యతిరేకముగా కనిపించారు. అతడు తన కుటుంబమును, తన వృత్తిని, సంపాదించుకున్నవాటిని మరియు తన కీర్తిని పోగొట్టుకున్నాడు. సమస్తము ఒకే రాత్రిలో వెళ్లిపోయాయి. అతని స్వంత ప్రజలే అతనిమీద దాడిచేయుటకు కోరుకొనుచుండిరి అంతేకాకుండ చివరికి చంపుటకు కూడ. అతనికి నమ్మడానికి ఎవరు లేరు, తన సమస్యలు లేక అనుభవములను పంచుకోవడానికి ఎవరు లేరు.

నాయకుడిగా ఉండుట అనేది తరచుగా ఒంటరి అనుభవమైయున్నది. పరిస్థితులు అనుకూలముగా ఉన్నప్పుడు, నాయకులు మెప్పును పొందుకుందురు, ఏది ఏమైనా, పరిస్థితులు వ్యతిరేకముగా ఉన్నప్పుడు, తరచుగా వారు తమ అంతరంగపు భావములను తెలియజేయుటకు ఎవరు ఉండరు. ఇతరులవలె, దావీదు సమస్తమును పోగొట్టుకున్నాడు, అయినప్పటికి తన చిరాకులను ఇతరులతో చెప్పటానికి అతనికి స్థలమేదియు లేదు లేక తన బాధను అరచిచెప్పుటకు. మీరు అతని మానసిక స్థితిని ఊహించగలరా?

కొన్నిసార్లు, దేవునికి దూరముగా ఉండుట అనేది మంచిది అని మనము విశ్వసించుదుము. ఏది ఏమైనా, దేవుడు మనకు తరచుగా పొడుగాటి త్రాడును అనుగ్రహిస్తాడు ఏలయనగా మన కొరకు ఆయన ప్రేమ చాలా లోతైనది మరియు అర్థము చేసుకోలేనిది. అది మన పాపములను మరియు అవిధేయతను అధిగమిస్తుంది. ఇందుకోసమే యేసుక్రీస్తు పరలోకములో సమస్తమును వదులుకొని మనుష్యరూపము ధరించుకున్నాడు- మనకు నిత్యజీవమును అనుగ్రహించుటకు.

ఆయన దేవుడై యున్నప్పటికి,

ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి,

దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తాను రిక్తునిగా చేసికొనెను.

మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. - ఫిలిప్పీ.... 2:6-8.

జీవమును తెచ్చుటకు మరియు మన ఉనికికి అర్థమును తెచ్చుటకు ఆయన సిలువమీద మరణించాడు, మన జీవితములో ఉద్దేశమును ఆయన మనకు తెలియజేశాడు. మనకు బహుమానములు ఇచ్చుటకు ఆయన మరల రాబోవుచున్నాడు, మరియు మనము ఆయనను ప్రేమించాలని మరియు ఆయనతో అన్యోన్య సహవాసము కలిగియుండాలని మనపట్ల ఆయన కోరిక కలిగియున్నాడు.

దావీదు ప్రభువునందు తన కొరకు బలమును కనుగొన్నాడు.

దావీదు నిరాశకు గురియయ్యాడని బైబిల్ సెలవిచ్చుచున్నది. ఏది ఏమైనా, ప్రభువునందు తనను తాను బలపరచుకున్నాడని కూడ అది సెలవిచ్చుచున్నది. వావ్! తుదకు తాను దేవునికి ఎంత దూరముగా ఉన్నాడో గ్రహించాడు. బలమునొందుటకు అతడు దేవునియొద్దకు తిరిగాడు. దేవుడే తన బలమునకు ఆధారమనియు, తన నిస్సహాయస్థితిలో ఆయనే సహాయకుడని తాను కనుగొన్నాడు. ఇబ్బంది సమయములలో దేవుడే నిరంతర సహాయకుడని అతడు గ్రహించాడు. దావీదు ప్రభువు సన్నిధిని వెదకాడు, తరువాత ఏమి చేయాలో దేవుడిని అడిగేవాడుగా మరియు మార్గము సరాళము చేయబడుటకు ఆయన ముఖమును వెదకాడు, సర్వశక్తుడిమీద తాను ఆధారపడుటను ప్రదర్శించాడు. ఈ సమయము, ప్రభువు యొక్క బలముతో ముందుకు వెళ్లాలని అతడు కోరుకున్నాడు.

బలము, ప్రోత్సాహము, క్షమాపణ మరియు పునరుద్ధరణ కొరకు తన యొద్దకు రావాలని దేవుడు మనలో కొందరిని ఇప్పుడే పిలుచుచున్నాడు. మనము ఎక్కడైతే ఉండాలో అదే స్థలమునకు మనము తిరిగి రావాలని ఆయన కోరుకొనుచున్నాడు. దావీదు దేవుని చేతులలో పడుటకు ఎంతమాత్రము ఆలస్యము చేయలేదు మరియు మనము కూడ అదే విధముగా చేయవలసినవారమై యున్నాము.

దావీదు దేవునియొద్దకు తిరిగి వచ్చినప్పుడు, సమస్తమును తిరిగి సంపాదించుకున్నాడని బైబిల్ సెలవిచ్చుచున్నది (1 సమూయేలు 30:18). తాను పోగొట్టుకొనిన సమస్తమును తిరిగి సంపాదించుకున్నాడు- కుటుంబము, ధనము, కీర్తి, స్థానము, స్నేహితులు, స్వాస్థ్యము, మరియు సంపద. దీనిని ఊహించండి. దావీదు సమస్తమును తిరిగి సంపాదించుకున్నాడు కేవలము తనకొరకు మాత్రమే కాదు అయితే తన మనుష్యుల కొరకు కూడ పోగొట్టుకున్నవాటిని సంపాదించుకున్నాడు. మనము ఆయనయందు విశ్వాసముంచినప్పుడు, మార్గము లేని చోట ఆయన మార్గమును కలుగజేయును. ఆయన అసాధారణ మార్గములను తెరచును.

ఒకవేళ మీరు దావీదు లాంటి పరిస్థితిలో మీరు ఉన్నట్లుగా భావిస్తున్నారేమో, సమస్తము పోగొట్టుకున్న వారిగా మరియు తిరిగి సంపాదించుకొనుట అసాధ్యము అని భావిస్తున్నారేమో మరియు బయటపడు మార్గము ఉందా అని ఆలోచిస్తున్నారేమో? నేను దీనిలో ఒంటరిగా ఉన్నాను అని భావిస్తున్నారేమో.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మనము ఒంటరివారము కామని జ్ఞాపకము ఉంచుకొనుము, తండ్రియొద్దకు పరుగెత్తుము, మన మంచి కొరకు సమస్తమును ఆయన ప్రణాళికచేయును.

ప్రియమైన స్నేహితులారా, దావీదు జీవితములో క్షీణదశ అతని ఆలోచనలలో నుండి వచ్చినది, కాబట్టి మనము ఏమి ఆలోచిస్తామో అని దాని గురించి జాగ్రత్త కలిగియుందాము. అదే సమయములో, మన తండ్రి కనికరముగల తండ్రియని ఆయన యొద్దకు తిరిగి వస్తామని ఆయన మనకొరకు ఎదురుచూస్తున్నాడని, ఎల్లప్పుడు తన చేతులను మన వైపు చాచుచున్నాడని జ్ఞాపకము ఉంచుకొందాము.

మీరు ఆయనయొద్దకు పరుగెత్తుదురా?

************

## చదువరులారా, శ్రద్ధతో గమనించండి!
## పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
ECHO OF HIS CALL
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 7th OCTOBER, 2024

If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**